క్లుప్తంగా

నేడు ఆసరా సంబరాలు

చిలమత్తూరు: మండల కేంద్రంలోని ఆర్బీకే సమీపంలో బుధవారం ఉదయం 10.30 గంటలకు వైఎస్సార్ ఆసరా మూడో విడత సంబరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామ్‌కుమార్ తెలిపారు. ఈ సంబరాలకు ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ హాజరవుతారని పేర్కొన్నారు.

రేపు పెనుకొండలో..

పెనుకొండ: పట్టణంలోని మార్కెట్‌యార్డ్ ఆవరణలో గురువారం వైఎస్సార్ ఆసరా సంబరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శివశంకరప్ప తెలిపారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శంకరనారాయణ హాజరవుతారన్నారు.

ఘనంగా గ్రామోత్సవం

మడకశిర: పట్టణ నడిబొడ్డున వెలసిన ఒడిసలమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు హోమాలు, పూజలు చేశారు.

ప్రతిష్టాత్మకంగా 'జగనన్నే మా భవిష్యత్'

మడకశిర: నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తిప్పేస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7 నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 76 సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.

భక్తిశ్రద్ధలతో గంగ పూజ



పాలబావి దగ్గర గంగాపూజ నిర్వహిస్తున్న దృశ్యం

రొళ్ల: రత్నగిరిలో వెలసిన కొల్హాపురి మహాలక్ష్మీదేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో గంగా పూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు మూల విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం పాలబావి వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారి విగ్రహాన్ని శుద్ధిచేసి విశేష పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వలువురు అమ్మవారికి బియ్యం పిండితో చేసిన జ్యోతులను మహిళలు ఊరేగింపుగా తీసుకుచ్చి అమ్మవారికి సమర్పించారు.

నేటి నుంచి జ్యోతుల ఉత్సవం

కొల్హాపురి మహాలక్ష్మీదేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నుంచి 8వ తేదీ వరకు వివిధ గ్రామాల వారిచే అమ్మవారికి జ్యోతుల ఉత్సవాలను నిర్వహించనున్నట్లు దేవదాయశాఖ సిబ్బంది తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

చిలమత్తూరు: మండలంలోని మరవకొత్తపల్లి క్రాస్ వద్ద 192 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. కృష్ణానాయక్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.


యంత్రసేవ పథకం రైతులకు వరం



ట్రాక్టర్‌ను అందిస్తున్న ఏఓ విజయభారతి

పరిగి: వైఎస్సార్ యంత్రసేవ పథకం రైతులకు వరమని ఏఓ విజయభారతి తెలిపారు. కస్టమ్ హైరింగ్ సెంటర్ పథకంలో భాగంగా మంగళవారం మోదా 1, మోదా 2, పైడేటి రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఉన్న రైతు మిత్ర గ్రూప్‌లకు వైఎస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా సబ్సిడీతో మంజూరైన ట్రాక్టర్లతో పాటు మంజూరైన పరికరాలను పంపిణీ చేశారు.

ఐచర్‌ను ఢీకొన్న బస్సు



దెబ్బతిన్న వోల్వో బస్సు

పెనుకొండ రూరల్: ఐచర్ వాహనాన్ని వోల్వో బస్సు ఢీ కొన్న ఘటన 44వ నంబర్ జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికుల వివరాలమేరకు.. అనంతపురం వైపు నుంచి హిందూపురం వెళ్తున్న ఐచర్ వాహనాన్ని గోనిపేట మలుపు వద్దకు రాగానే ఖమ్మం నుంచి బెంగుళూరు వెళ్తున్న వోల్వో బస్సు ఢీ కొంది. ఈ ఘటనలో బస్సు ముందు భాగంగా పాక్షికంగా దెబ్బతింది. బస్సులో ప్రయాణిస్తున్న 27 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. దాదాపు రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. డ్రైవర్ ఇనాయత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రమేష్ బాబు పేర్కొన్నారు.

మహిళాభ్యున్నతే జగనన్న ధ్యేయం

- ఎమ్మెల్యే తిప్పేస్వామి



గుడిబండ: మహిళలకు మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి



గుడిబండ: కార్యక్రమానికి హాజరైన మహిళలు

గుడిబండ: వైఎస్సార్ ఆసరాతో మహిళలకు కొండంత భరోసా లభించిందని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయం ముందు మూడో విడత ఆసరా సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీతోనే మహిళా సంక్షేమం, అభ్యున్నతి సాధ్యమన్నారు. అక్కచెల్లెమ్మలకు, పేద వర్గాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీల్లో 98 శాతం హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచారన్నారు. అమ్మఒడి, విద్యాదీవెన, విద్యాకానుక, వైఎస్సార్ ఆసరా, చేయూత వంటి పథకాలతో మహిళలకు ఎంతో చేయూతనిచ్చారని పేర్కొన్నారు. రాజకీయాల్లో కూడా 50 శాతం సీట్లను మహిళలకే కేటాయించారని గుర్తు చేశారు. రాష్ట్రంలోని మహిళలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అండగా ఉండాలన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ లాంటి వారు ఎంత మంది వచ్చినా, ఎన్ని కుతంత్రాలు పన్నినా 2024 ఎన్నికల్లో మళ్లీ జగనే ముఖ్యమంత్రి అవుతారన్నారు. అనంతరం మండలంలో డ్వాక్రా సంఘం సభ్యులకు రూ. 6.22 కోట్ల మెగా చెక్కును ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కేక్ కట్ చేయడంతో పాటు, జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, ఎంపీపీ రాధమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు భూతరాజు, ఎంపీడీఓ రామారావు, వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నాగన్న, సింగల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, జేసీఎస్ కన్వీనర్ కె.శివకుమార్, సర్పంచ్‌లు యంజారేగౌడు, రంగస్వామి, మండల భూత్ మేనేజర్ కృష్ణమూర్తి, ఎంపీటీసీ సుశీల, బీసీ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్లు పాండు, రమేష్, ఏపీఎమ్‌లు ముత్యాలప్ప, నాగరాజు, మహిళా సంఘాల సభ్యులు, వెలుగుసిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉండాలి

- ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్



ఆసరా మూడో విడత మెగా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్



హిందూపురం: మహిళలతో కిక్కిరిసిన ఆసరా సభ

హిందూపురం: మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దడానికి డ్వాక్రాసంఘాలను బలపేతం చేస్తూ ఆసరా, చేయూత, సున్నావడ్డీలాంటి పథకాలిచ్చి మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. ఆసరా వారోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం స్థానిక ఎంజీఎం క్రీడామైదానంలో 1699 డాక్వా సంఘాలలోని 16,925 మంది మహిళలకు మూడో విడుత ఆసరా మొత్తం రూ.13.68 కోట్ల మెగా చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇక్బాల్ మాట్లాడుతూ కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళలే ప్రధాన పాత్ర పోషిస్తారని, అక్క చెల్లెమ్మలు ఆర్థిక స్వావలంబన సాధించాలనే మహిళా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టినప్పటి నుంచి నేటి వరకు నాలుగేళ్లలో రూ.2 లక్షల కోట్లను దళారులు లేకుండా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరేలా చేసిన ఏకైక సీఎం జగనన్నే అన్నారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబు మహిళలకు రుణమాఫీ చేస్తానని మోసం చేసి డ్వాక్రా సంఘాలను అప్పుల ఊబిలోకి నెట్టేశారని గుర్తు చేశారు. మరోసారి చంద్రబాబు అధికారం చేపడితే కరవు వెంట రావడంతో పాటు సంక్షేమ పథకాలన్నీ ఆపేస్తారని తెలిపారు. అందుకే అన్ని వర్గాల ప్రజలు మరోసారి జగనన్ననే గెలిపించాలన్నారు. అనంతరం డ్వాక్రా సంఘ సభ్యులతో కలిసి ఎమ్మెల్సీ సీఎం జగన్ కటౌట్‌కు క్షీరాభిషేకం చేశారు. అలాగే సభ్యులకు డ్రెస్‌కోడ్ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజతో పాటు మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, వైఎస్సార్‌సీపీ మాజా సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, వైస్‌చైర్మన్ జబీవుల్లా, తెలుగు తల్లి, భరతమాత మహిళా సమాఖ్య అధ్యక్షులు మల్లికాభాను, మమత, మెప్మా సీసీఎంఎం హరినాథ్‌రెడ్డి, సీఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యాలు

ఆసరా సంబరాలకు వేలాది మంది మహిళలు తరలిరావడంతో ఎంజీఎం మైదానం కిక్కిరిసింది. డ్వాక్రా సంఘాల మహిళలు సంతోషంతో పలు పాటలకు నృత్యాలు చేశారు. మహిళా సంఘం సభ్యులతో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్, మహిళా కౌన్సిలర్లు 'రావాలి..జగనన్న' అనే పాటకు నృత్యం చేసి అందరినీ ఉత్సాహపరిచారు.

ఉష్ణోగ్రత సమాచారం

(గరిష్ఠం)

హిందుపురం:	37.0
పెనుకొండ:	39.0
మడకశిర:	37.0

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి



సీనియర్ నాయకుడు సుందరరాజును పరామర్శిస్తున్న నవీన్ నిశ్చల్

చిలమత్తూరు: మండలంలో వైఎస్సార్‌సీపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ పేర్కొన్నారు. మంగళవారం నాయకులు, కార్యకర్తల ఆత్మీయ కలయికలో భాగంగా ఆయన కొడికొండ పంచాయతీలోని కొడికొండ, దళవాయిపల్లి, బలిజపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తల ఇళ్లకు వెళ్లి మాట్లాడారు. నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించేలా కృషిచేయాలని సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సుందరరాజును పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్లు సదాశివరెడ్డి, మద్దిపి లక్ష్మీనారాయణ, నాయకులు రామచంద్రారెడ్డి, హరీష్, చౌడప్ప, నవీన్, మాజీ ఎంపీటీసీ చారి పాల్గొన్నారు.

ప్రసవ మరణాల మాటే వినిపించకూడదు

పరిగి: తల్లీబిడ్డ సురక్షితంగా ఉండటానికి వైద్యారోగ్యశాఖ నిరంతరం కృషి చేయాలని, ప్రసవ మరణాలు అన్న మాటే వినపించకూడదని పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్లు నవీన, స్వరూపరెడ్డి తెలిపారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం ఆశా డే సందర్భంగా నిర్వహించిన సమీక్షలో వారు పలు సూచనలు, సలహాలిచ్చారు.

7 నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు'

- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన మంచిని ప్రజలకు వివరించండి
- గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో ఎమ్మెల్యే శంకరనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

పరిగి: ప్రతి గ్రామంలోనూ ఈనెల 7వ తేదీ నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, దీనికి పార్టీ శ్రేణులంతా సన్నద్ధం కావాలని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ తెలిపారు. పరిగిలో మంగళవారం జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్లతో పాటూ ప్రజాప్రతినిధులు, నాయకుల, కార్యకర్తలతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 7న ప్రారంభమయ్యే జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ప్రతి గ్రామ సచివాలయ కన్వీనర్, గృహ సారథులు, ఆయా స్థానిక వలంటీర్‌తో పాటు సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, మండల నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకుని ప్రతి గడపలోనూ కనీసం పది నిమిషాలు గడపాలని కోరారు. ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించాలన్నారు. పార్టీని నమ్ముకున్న ఏఒక్క కార్యకర్తకూ అన్యాయం జరగదని, భవిష్యత్తులో ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం దక్కుతుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరసింహమూర్తి, ఎంపీపీ సవిత ప్రభాకర్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి డీవీ రమణ, జిల్లా కార్యదర్శి ప్రభాకర్, కాణిపాకం ఆలయ ట్రస్టు డైరెక్టర్ మారుతీస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు మారుతీరెడ్డి, జెడ్పీటీసీ శ్రీరామప్ప, సచివాలయ మండల కన్వీనర్ గంగాధర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సలీం తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: ముఖ్యమంత్రి జగనన్నతోనే భావితరాలకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుంది. అలాంటి గొప్ప నాయకుడికి ప్రజలు అండగా నిలవాలి' అని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా గృహ సారథులు, వలంటీర్లతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ హయాంలో చంద్రబాబు ఏకంగా 600 హామీలిచ్చి ముఖ్యమంత్రి అయ్యాక హామీలన్నీ తుంగలో తొక్కారని విమర్శించారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బోయ నరసింహ, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్‌చైర్మన్లు సునీల్, జయశంకరరెడ్డి, కౌన్సిలర్లు తయూబ్, భాస్కర్‌నాయక్, రఘునాథరెడ్డి, సద్దాం, రామాంజినేయులు, శేషాద్రి, బోయ బాబు, శ్రీరాములు, యాసిన్, రేపటి గణేష్, ఫరీద్, కిరణ్, చండానాయక్, క్రిష్ణ, మారుతి, గోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రొద్దం/సోమందేపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు చేస్తున్న అభివృద్ధిని వివరిస్తూనే గత టీడీపీ పాలనలో చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాన్ని ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే శంకరనారాయణ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రొద్దం, సోమందేపల్లి మండలాలకు సంబంధించిన గృహసారథులు, సచివాలయ కన్వీనర్లతో ఈనెల 7 నుంచి ప్రారంభం కానున్న జగనే మా భవిష్యత్ కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో రొద్దం మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య, సోమందేపల్లి కన్వీనర్ నారాయణరెడ్డి, రొద్దం సచివాలయాల సమన్వయకర్త ఆర్‌ఏ రవిశేఖర్‌రెడ్డి, ఎంపీపీ చంద్రశేఖర్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, సోమందేపల్లి సచివాలయాల సమన్వయకర్త ఇమామ్‌వలి, మాజీ కన్వీనర్ వెంకటత్నం, వేణు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధిని వివరించండి

మడకశిర: మడకశిర మున్సిపాలిటీ పరిధిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లాలో సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్ల సమావేశాన్ని నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ విక్రమ్, పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు జయరాజ్, దాసన్న, సతీష్, శ్రీనివాసులు, సైపుల్లా, తదతరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండల పరిధిలోని మెళవాయి పంచాయతీలోని సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ప్రజాప్రతినిధులతో మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, ఎంపీపీ కవిత సమావేశం నిర్వహించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలన్నారు. సర్పంచ్ రంగనాథ్, ఎంపీటీసీ గంగరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

కియా సహకారాన్ని తీసుకుందాం



మాట్లాడుతున్న నగర పంచాయతీ చైర్మన్ ఉమర్ ఫారూక్‌ఖాన్

పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ అభివృద్ధికి కియా కార్ల పరిశ్రమ సహకారం తీసుకుందామని పలువురు కౌన్సిలర్లు తెలిపారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం బడ్జెట్ సమావేశం జరిగింది. 2023–24 సంవత్సరానికి రూ.10.96 కోట్లతో వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రఘునాథరెడ్డి తదితరులు మాట్లాడుతూ కియా కార్ల పరిశ్రమ సహకారంతో పెనుకొండలో మెరుగైన తాగునీటి సౌకర్యం, విద్యుత్ లైట్ల సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్ మాట్లాడుతూ త్వరలోనే ఒక నివేదిక సిద్ధం చేసి కియా ప్రతినిధులను కలసి సహకారాన్ని కోరదామన్నారు. సమావేశంలో కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ మాట్లాడుతూ ప్రస్తుత వార్షిక బడ్జెట్‌లో నీటికి 27 శాతం, రోడ్లకు 5 శాతం, వీధి దీపాలకు 13 శాతం, భవనాలకు సంబంధించి 26 శాతం నిధులు కేటాయించామన్నారు. పట్టణంలో అమృత్–2 కింద రూ. 95 లక్షలతో పట్టణాన్ని సుందరీకరిస్తున్నట్లు తెలిపారు. వైస్‌చైర్మన్‌లు నందిని, సునీల్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైభవంగా జ్యోతుల ఉత్సవం



జ్యోతులను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

మడకశిరరూరల్: మండల పరిధిలోని గౌడనహళ్లిలో మంగళవారం కనుమ మారెమ్మ దేవతకు భక్తిశ్రద్ధలతో మహిళలు జ్యోతులను సమర్పించారు. దాదాపు 18 ఏళ్ల తర్వాత గ్రామంలోకి కనుమ మారెమ్మ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గ్రామ మధ్యలో కుర్చోబెట్టి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో జ్యోతులను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

మూడు నెలల్లో పట్టాలివ్వాలి

- సబ్‌కలెక్టర్ కార్తీక్



గుట్టపొరంబోకు స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ కార్తీక్

పెనుకొండ: పట్టణంలోని మడకశిర రోడ్డులో ఉన్న సర్వేనంబర్ 668లో ఉన్న ఖాళీ స్థలాన్ని గుర్తించి మూడు నెలల్లో పట్టాలకు సిద్ధం చేయాలని సబ్ కలెక్టర్ కార్తీక్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని 668 సర్వేనంబర్‌లో ఉన్న గుట్టపొరంబోకు స్థలాన్ని సబ్‌కలెక్టర్ మంగళవారం తహసీల్దార్ స్వర్ణలత, సర్వేయర్ కోదండపాణి ఇతర సిబ్బందితో కలసి తనిఖీ చేశారు. గతంలో ఈ ప్రాంతాన్ని నిషిద్ధ స్థలంగా గురించి ఆక్రమణలు జరగకుండా చూడాలని ఆదేశించినా తగిన చర్యలు ఎందుకు తీసుకోలేదని తహసీల్దార్‌పై మండిపడ్డారు. ఇలాంటి విషయాలను గుర్తించకుండా ఏ చేస్తున్నారంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే ఒకసారి తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధ్యతారాహిత్యమేనన్నారు. ఇంత పెద్ద ఎత్తున నిషిద్ధ ప్రభుత్వ భూమిలో బ్లాస్టింగ్ చేస్తూ భూఆక్రమణకు కబ్జాదారులు నానా ప్రయత్నాలు చేస్తుంటే చోద్యం చూడటం తగదని హితవు పలికారు. వెంటనే ఈ ప్రాంతంలో సర్వే చేసి నిషిద్ధ ప్రాంతంగా బోర్డు నాటించాలని, భూకబ్జాకు ప్రయత్నిస్తున్న వారిపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అర్హులైన పేదలను గుర్తించి మూడు నెలల్లో ఇంటి స్థలాలు ఇవ్వడానికి లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలన్నారు. మరోసారి పొరపాటు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. తహసీల్దార్ స్వర్ణలత మాట్లాడుతూ ఫేక్ పట్టాలతో భూకబ్జాకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, గుట్ట పొరంబోకు స్థలంలో ఎలాంటి పట్టాలు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు.

గ్రామాభివృద్ధిపై దృష్టి సారించండి


మడకశిరరూరల్: మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఆదాయ వనరులను పెంపొందించుకొని గ్రామాభివృద్ధికి కృషిచేయాలని పెనుకొండ డీఎల్‌డీఓ శివారెడ్డి ఉద్యోగులకు సూచించారు. మంగళవారం ఆయన ఆర్ అనంతపురం, ఛత్రం, బుళ్లసముద్రం, కదిరేపల్లి గ్రామ సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పన్నుల వసూలు, జగనన్న స్వచ్ఛ సంకల్పం, సచివాలయ సేవలు, సంక్షేమ పథకాల అమలు తీరుపై పలు సూచనలు, సలహాలిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సోనిబాయి, ఈఓఆర్డీ శైలజ, కార్యదర్శులు, ఉద్యోగులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మడకశిర: ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని డీఎల్‌డీఓ శివారెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం ఎస్‌డీజీ సర్వేపై మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. డీఎల్‌డీఓ మాట్లాడుతూ సర్వేని మున్సిపాలిటీ పరిధిలో పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. కమిషనర్ ప్రభాకర్‌రావు, మేనేజర్ నజీర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం

పావగడ: స్థానిక సవిత సామాజిక వర్గానికి చెందిన క్షురకుల సమస్యలు పరిష్కరిస్తామని స్థానిక విధాన సభ క్షేత్రం కాంగ్రెస్ అభ్యర్థి హెచ్‌వీ వెంకటేశ్ తెలిపారు. పట్టణంలోని సాయిరాం మందిరంలో మంగళవారం నిర్వహించిన క్షురకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాలూకా వ్యాప్తంగా ఇళ్లు లేని పేద క్షురకులకు వసతి సౌలభ్యం కల్పిస్తామన్నారు. సముదాయ భవనం నిర్మిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఒక వ్యక్తికి 10 కేజీల బియ్యం, నెలకు రూ. 2 వేల ఆర్థిక సాయం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం పథకాలు అమలు చేస్తామన్నారు.

వైభవంగా హారతుల ఉత్సవం



వలసలో మారెమ్మదేవికి హారుతులు ఇస్తున్న భక్తులు

అమరాపురం: మండలంలోని వలస, హాలుకూరు గ్రామంలో మారెమ్మ, కరియమ్మ దేవతలకు హారతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు జ్యోతులతో ఆలయానికి చేరుకున్నారు. ఆలయాల చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి అమ్మవారికి హారతులిచ్చారు.

ఘనంగా మహావీర జయంతి

పావగడ: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహావీర జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహావీర చిత్ర పటానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. బీఈఓ అశ్వర్థనారాయణ, పీఈఓ బసవరాజ్, సూపరింటెండెంట్ జయప్రకాశ్ రెడ్డి, ఈసీఓ వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.